# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





### మళ్లా పైరవీకారుల కాలం అచ్చినట్లే..

చిట్యాల : కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తామంటే మళ్లా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. పైరవీకారుల కాలం అస్తది. ధరణి వల్లే భూములు భద్రంగా ఉన్నయ్. రైతుబంధు పడతాంది. అంతేకాకుండా అనుకోకుండా రైతు మరణిస్తే రూ.5 లక్షల బీమా వస్తున్నది. ఆ కుంటుంబానికి ఆసరా అవుతున్నది. ధరణిపోతే ఇవన్నీ ఎట్లా వస్తయ్, పట్టాదారు, అనుభవదారు, కబ్జాదారుల కాలం మళ్లీ తీసుకొస్తే గొడవలు పెరుగుతయ్. కాస్తులో ఉన్న రైతులపై పట్టాదారుల పెత్తనం కొనసాగుతుంది. పట్టాదారుగా రైతులు మార్చుకునేందుకు మళ్లీ ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరగాలి. పైరవీకారులకు పైసలియ్యాలె. మళ్లా ఎనకటి గోస పడాలె. అందుకే ధరణి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండాలి.

**– ఎండీ మొయినుద్దీన్, అందుకుతండా, చిట్యాల**

### 10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం ఎట్ల చేత్తం



పలిమెల : 10 హెచ్‌పీ మోటర్లతో ఎవుసం ఎట్లా చేత్తం. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 10 హెచ్‌పీ మోటర్లు పెడితే ఎంత కరెంట్ కాలుతది. ఎంత బిల్లు వత్తది. పెట్టిన కూడా బోరు బావుల్లో నీళ్లు ఉండద్దా. కరెంట్ లోడు పెరిగి మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. కాంగ్రెసోళ్లకు ఎన్నికలు రాగానే రైతులు గుర్తుకొత్తరు. గతంలో రైతులను పట్టించుకోలేదు. అప్పుడు కరెంట్ ఎప్పుడత్తదో తెలియక పోయేది. స్టాటర్ ఒత్తితేనే తెలిసేది. ఇప్పుడు 24 గంటల కరెంట్ వత్తాంది. కాంగ్రెసోళ్లను నమ్మి ఓటేత్తె మళ్లా కాలిన ట్రాన్స్‌ఫార్మర్లను గద్దెకు ఎక్కించుడు, దించుడు కథ మొదలైతది. కాంగ్రెస్ పాలన వద్దే వద్దు 24 గంటల కరెంట్ ఇస్తున్న సర్కారునే మళ్లీ గెలిపించుకుంటాం.

**–పడాల మల్లయ్య, పలిమెల**

### పాత కథలు చాలైతయ్..



కాటారం : ధరణి పోతే మళ్లీ పాత కథలే చాలైతయ్. గదే తిరుగుడు, గదే తినిపిచ్చుడు. చెప్పులరిగెదాంక తిరుగుడే ఉంటది. ధరణి వచ్చిందంటే ఎప్పుడంటే అప్పుడు మీ సేవ కేంద్రాలకు పోయి భూముల లెక్క సూసుకోవచ్చు. ఇంతకు ముందు ఇదంతా ఎక్కడిది. భూముల లెక్క జూడాలంటే చేతుల కొన్ని పైసలు పెట్టాలె. రమ్మన్నప్పుడు పోవాలె. దీని వల్ల నరకం జూసినం. ఇగ ఇప్పుడైతే రిజిస్ట్రేషన్ చేయించుకునుడు కూడా వీజీ అయిపోయింది. ఎమ్మార్వో ఆఫీస్‌లనే రిజిస్ట్రేషన్ జేసుకునుడు అందరికి సౌలత్ అయింది.

**– సుదాటి దేవేందర్, రైతు, గారెపల్లి, కాటారం**

### కాంగ్రెస్‌ను నమ్మితే చీకటే..



మహదేవపూర్ : గతంలో కరెంట్ కష్టాలతోటి ఆగమైనం. రాత్రింబవళ్లు బాయి కాడనే ఉండుడయ్యేది. లో వోల్టేజీ సమస్యతో మోటర్, ఫ్యూజులు కాలిపోయేది. పంటలకు నీళ్లు అందక ఎండిపోయేది. సీఎం కేసీఆర్ వచ్చినంకనే మా రైతుల కష్టాలు తీరినయ్. 24 గంటల ఉచిత కరెంట్, రైతు సంక్షేమ పథకాలతో సంతోషంగ ఎవుసం చేసుకుంటున్నం. మునుపటి కష్టాలు తప్పినయ్. కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంట్ ఇస్తామంటుండ్రు. 3 గంటలతో ఒక దొయ్యనన్న పారుతదా? గట్లయితే ఇగ పంటలు మొత్తం ఎండుడే అయితది. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలని చెబుతుండ్రు. అది సాధ్యమయ్యే పనేనా? అంత పెద్ద మోటర్లు పెడితే బాయిల కాడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. కాంగ్రెస్ ను నమ్మితే మళ్లా రైతులకు చీకటే. మేలు చేసే సీఎం కేసీఆర్ సార్ మళ్లా రావాలె.

**–ములకల్ల తిరుపతిరెడ్డి, సూరారం, మహదేవపూర్**

### కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తం..



మహదేవపూర్ : గత పాలనలో ఎవుసం అంటెనే దుఃఖం అచ్చేది. సచ్చుకుంట, బతుక్కుంట ఎవుసం చేసినం. అరిగోస పడ్డం. సీఎం కేసీఆర్ వచ్చినంకనే మాకు కరెంట్ కష్టాలు తీరినయ్. కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్ పెట్టాలంటుండ్రు. మూడు గంటల కరెంట్‌తో ఒక ఎకరం కూడ పారదు. ఇగ ఎవుసం ఎట్ల చెయ్యాలే. 10 హెచ్‌పీ మోటర్ పెడితే అది ఖర్చుతో కూడిన పని. ఒకవేళ పెట్టినా లోడ్ ఎక్కువై ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయ్. రేవంత్‌రేడ్డి పూటకో మాట చెప్పుకుంట రైతులకు ఆయోమయానికి, ఆందోళనకు గురిచేత్తాండు. రేవంత్‌రెడ్డి మంచిగ ఉన్న ఎవుసాన్ని చూసి ఓర్వలేక నాశనం చేయడానికి కుట్ర పన్నుతున్నడు. వాళ్లను నమ్మితే మళ్లా పంటలు ఎండుడే. రైతులు మునుపుటి గోసలు మళ్లా పడుతరు. రైతు బాగుకోసం నిరంతరం ఆలోచన చేసే సీఎం కేసీఆర్ సార్ మళ్లా రావాలి. ఆయనతోనే మేలు జరుగుతది.

**–ఓడేటి రవీందర్ రెడ్డి, సూరారం, మహదేవపూర్**

### రైతుల మంచికోరే నాయకుడు కేసీఆర్



నర్సింహులపేట: 40 ఏళ్లుగా వ్యవసాయం చేసుకుంటున్నా. రైతులను ఆదుకున్న పార్టీలు లేవు. అప్పుల బాధతో ఇబ్బందులు పడినా అప్పట్లో కనీసం కన్నెత్తి చూడలేదు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత రైతుల బాగోగులు చూసే నాయకుడు కేసీఆర్ ముఖ్యమంత్రి అయిండు. మొదట్లో ఎకరానికి రూ.8వేలు, ఆ తర్వాత రూ.10 వేలు, ఇప్పుడు మళ్ల రూ.12వేలు ఇవ్వడంతోపాటు ఐదేళ్లలో రూ.16 వేలు ఇస్తామని చెప్పిండ్రు. మాట ఇస్తే తప్పకుంట చేస్తడు. మా నమ్మకం ఉంది. 24గంటల కరెంట్, వ్యవసాయానికి సాగునీరు తీసుకచ్చిండ్రు. ఇంత మంచిగా మాకు అండగా ఉండే నాయకుడికి రైతులందరూ రుణపడి ఉంటం. గతంలో పంటలు పండించాలంటే పెట్టుబడి కోసం వ్యాపారుల దగ్గరకు వెళ్లేవాళ్లం ఇప్పుడు అ తిప్పలు లేవు.

**- పసుపులేటి వెంకన్న, రైతు, నర్సింహులపేట**



### రికార్డులు మార్చి ముంచుతరు

కృష్ణకాలనీ : ధరణిని తీసేస్తే పట్వారీ వ్యవస్థ వస్తుంది. దీంతో భూ రికార్డులు మార్చి రైతులను నిలువునా ముంచుతరు. ధరణి వచ్చినంక మా భూములకు రక్షణ కలిగింది. మా భూములు ఎక్కడున్నయి ? ఎంత ఉన్నయి? అనేది సెల్ ఫోన్లలో చూసుకుంటున్నం. రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగకుండా మాకు కావాల్సిన పత్రాలను 5 నిమిషాల్లో తీసుకుంటున్నం. పాత పద్ధతి వస్తే పట్వారీలు పైసలు తీసుకొని కూడా అవసరానికి పత్రాలు ఇవ్వరు. పని ఇడిసిపెట్టుకొని రోజుల తరబడి తిరుగాల్సి వస్తుంది. రేవంత్‌రెడ్డిది ఓ దిక్కుమాలిన ఆలోచన. రైతులు బాగుపడడం ఆయనకు ఏమాత్రం ఇష్టంలేనట్టుంది. రైతులను కష్టపెట్టినోడు బాగు పడింది చరిత్రలో లేదు. రైతు బిడ్డ కేసీఆర్ పాలనను చూసి నేర్చుకోవాలె.

**– పెద్దిరెడ్డి సురేశ్‌రెడ్డి, శ్యామగడ్డ, జంగేడు, జయశంకర్ భూపాలపల్లి**

## ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు
- విధుల్లో రెండు వేల మంది పోలీస్ సిబ్బంది
- విలేకరుల సమావేశంలో భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖారే

కృష్ణకాలనీ, నవంబర్ 29 : జిల్లాలో ప్రణాళికతో, ప్రశాం వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పీ కిరణ్ ఖారే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలోని మినీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో సుమారు 2వేల మంది ఛత్తీస్‌గఢ్ హోంగార్డులు, సీఆర్‌పీఎఫ్, జిల్లా పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు చేపట్టినట్లు ప్తారు. జిల్లా పరిధిలోని భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో ప్రత్యేక పెట్రోలింగ్, పార్టీలు, రూట్‌మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్, (QRT) స్ట్రైయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైయికింగ్ టీమ్స్, 10 సీఆర్‌పీఎఫ్, కంపెనీల కేంద్ర బలగాలను, జిల్లా పోలీసుల సేవలు వినియోగించుకుంటున్నామన్నారు. జిల్లాలో మొత్తం 405 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయనీ, ఇందులో మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు 76, సమస్యాత్మాక పోలింగ్ కేంద్రాలు 102 ఉన్నట్లు వివరించారు. మావోయిస్ట్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసుల బలగాలను మోహరించామన్నారు. పటిష్ట భద్రత మధ్య ఈవీఎంలను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్నామన్నారు. జిల్లాలో రెండు అంతర్ రాష్ట్ర, మూడు ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఎవరైన చట్ట వ్యతికరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనల కేసులు 18 నమోదయ్యాయన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం ఇతర విలువైన వస్తువులు పంచొద్దని సూచించారు. సమావేశంలో భూపాలపల్లి డీఎస్పీ రాములు, సీఐ రాంనర్సింహారెడ్డి, ఆయా మండలాల ఎస్సైలు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖారే

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-315036

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లుకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565